# సర్కారుపై పోరు.. దద్దరిల్లె ఊరు



ఆకలినైనా సహిస్తం కానీ అన్యాయాన్ని సహించం.. ఇది తెలంగాణ గడ్డ పౌరుషం.. తప్పు జరిగినప్పుడు నిలదీయడం ఈ గడ్డ నైజం.. మాట తప్పినోళ్లని, మాయమాటలు చెప్పినోళ్లని సందర్భం వచ్చినప్పుడల్లా ప్రశ్నించడం ఇక్కడి ప్రజల స్వభావం.. కడుపు ఎండినోడిని కాదని కడుపు నిండినోడికి పెడుతుంటే ఖాళీ కడుపుతోనూ కదం తొక్కి గడగడలాడించడం తెలంగాణ గుండె ధైర్యానికి నిలువెత్తు నిదర్శనం.. రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, పలు పథకాలకు అనర్హులను ఎంపిక చేశారంటూ ఆడ, మగ, యువకులు, వృద్ధులు తిరగబడ్డారు. గ్రామ సభల సాక్షిగా నిప్పులాంటి నిజాన్ని నిర్భయంగా ఎలుగెత్తి చాటారు.

## భరోసా లేదు.. గిరోసా లేదు పో..



నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం నర్సాపూర్‌లో రైతుభరోసాపై ప్రశ్నించిన రైతును నెట్టేస్తున్న పోలీసు

## పోలీసుల మధ్యే గ్రామసభ




మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని బోయపల్లిలో పోలీసు అధికారులతో కలిసి గ్రామసభ నిర్వహిస్తున్న తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్

## మా దరఖాస్తుల సంగతేంటి?



జనగామ జిల్లాలోని జఫర్‌గఢ్‌లో గ్రామసభలో నిలదీస్తున్న వారికి నచ్చచెబుతున్న అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్

## ఇందిరమ్మ పాలన కదా.. ఇల్లు ఇవ్వండి ప్లీజ్



పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామసభలో తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఎంపీడీవో లలిత కాళ్లపై పడి వేడుకుంటున్న గెల్లెన లావణ్య

## మేము లెక్కల్లో లేమా?



నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

## గ్రామ సభనా.. కాంగ్రెస్ సభనా?




పెద్దపల్లి జిల్లా రామగుండం 31వ డివిజన్‌లో జరిగిన వార్డు సభలో వేదికపై కూర్చున్న కాంగ్రెస్ నాయకులు

## ఏడాది నుంచి రైతు భరోసా ఎందుకిస్తలేరు?



సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్‌లో మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను నిలదీస్తున్న రైతు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అయినా ఇప్పటివరకు రైతు భరోసా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తున్న అన్నదాత

## తప్పతాగి లిస్టు తయారు చేశారా..



మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీశ్.. తప్పతాగి లిస్టు తయారు చేశారని ఆగ్రహించిన సతీశ్

## మేము అర్హులము కాదా?



అర్హుల పేర్లను జాబితా నుంచి తొలగించారంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మూడో డివిజన్ ప్రజలు

## నచ్చినోళ్లకే రేషన్ కార్డులు ఇస్తర?



యాదాద్రి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో అనర్హులకు రేషన్ కార్డులు ఇస్తున్నారని అధికారులను నిలదీస్తున్న ప్రజలు

## అంతా మీ ఇష్టమేనా..?



ఇష్టమొచ్చినట్టు అర్హుల జాబితా తయారు చేశారని సిద్దిపేట జిల్లా పాలమాకుల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభలో ఆందోళనకు దిగగా సముదాయిస్తున్న పోలీసులు

## మా పేర్లు ఎలా మాయమయ్యాయి..



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం జకల్‌దాని తండాలో రేషన్ కార్డుల జాబితాలో తమ పేర్లు లేవని నిలదీస్తున్న స్థానికులు

## అర్హులను కాదని అనర్హులను ఎంపిక చేస్తర




యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం రాయరావుపేట్ గ్రామంలో అనర్హులను ఎంపిక చేశారని అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

## ఇది పద్ధతి కాదు సార్..



జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం జిల్లెడుదిన్నెలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

## అర్హుల జాబితా.. తప్పుల తడక..



వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం అన్నారం గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు. అర్హుల జాబితా తప్పుల తడకగా ఉందంటూ ఆగ్రహించిన ప్రజలు

## ఇల్లు ఇప్పించండి సారూ...



పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలో తమకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని వేడుకుంటున్న స్థానికులు

## పేర్ల గురించి అడగొద్దు.. వెళ్లిపోండి




నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌లో రేషన్‌కార్డుల జాబితాలో పేర్లు లేకపోవడంపై ప్రశ్నిస్తున్న మహిళలను సభ నుంచి వెళ్లగొడుతున్న పోలీసులు